ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

# ప్రాంతీయ వార్తలు

తేదీ : 09.11.2025 సమయం : 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణ అభివృద్ధిలో కేంద్రం పాత్రపై బహిరంగ చర్చకి సిద్ధమని.. అందులో పూర్తి వాస్తవాలు వెల్లడిస్తానని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు..
2. దేశంలో ఏర్పాటయిన గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లలో 70శాతం హైదరాబాద్ లో ఏర్పాటయ్యాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.
3. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నిక ప్రచారం చివరి దశకు చేరుకుంది. ఈరోజు సాయంత్రంతో పార్టీల ప్రచార పర్వం ముగుస్తుంది.
4. ఈరోజు జాతీయ న్యాయసేవల దినోత్సవం జరుపుకుంటున్నారు. .

ఓపెన్ డిబేట్

తెలంగాణ అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం పాత్రపై బహిరంగ చర్చ నిర్వహిస్తే పూర్తి వివరాలు వెల్లడించనున్నట్లు కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి తెలియజేశారు. ఈమేరకు హైదరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడికి కేంద్రమంత్రి లేఖ రాశారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ఏమీ చేయలేదంటూ ఎన్నికలు వచ్చిన ప్రతిసారి బీఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీలు నిరాధార ఆరోపణలు చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. నిజానిజాలు ప్రజలకు తెలియాల్సి అవసరం ఉందని , అందుకే తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఏం చేసిందో నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నానని కిషన్ రెడ్డి వివరించారు. ఈ విషయంపై బహిరంగ చర్చకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావుతో సిద్ధంగా ఉన్నామని ఆయన వెల్లడించారు.

డెస్క్

రేవంత్

దేశంలో ఇటీవలి కాలంలో ఏర్పాటయిన గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు - జీసీసీలలో 70శాతం హైదరాబాద్ లో ఏర్పాటయ్యాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రపంచానికి అవసరమైన మానవ మేధస్సును

మన హైదరాబాద్ నుంచి అందిస్తున్నామన్నారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో జరిగిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ...

బైట్ - రేవంత్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రధాన పార్టీల ముఖ్యనేతలతో మీట్ ది ప్రెస్ కార్యక్రమాలు నిర్వహించారు.

డెస్క్

హైవే

ఫ్యూచర్‌సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టు వరకు ప్రతిపాదిత గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ రహదారి నిర్మాణానికి 20వేల కోట్ల రూపాయలు ఖర్చవుతుందని ప్రాథమికంగా తేలింది. మొత్తం 297 కిలో మీటర్ల మేర నిర్మించనున్న రోడ్డు అలైన్‌మెంట్, భూసేకరణ, పరిహారం, నిర్మాణ ఖర్చు తదితర అంశాలపై ప్రభుత్వం ఒక నివేదికను రూపొందించింది. గ్రీన్‌ఫీల్డ్ హైవేతోపాటు రాష్ట్రంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న రోడ్ల వివరాలను తెలియజేస్తూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిన్న ఓ ప్రకటన విడుదల చేశారు. 8వేల కోట్ల రూపాయలతో మన్ననూరు నుంచి శ్రీశైలం దాకా 52 కిలోమీటర్ల మేర నిర్మించనున్న ఎలివేటెడ్ కారిడార్ ప్రతిపాదనలు తుది దశకు

చేరాయని తెలిపారు. మొత్తంగా రాష్ట్రంలో 88వేల 799 కోట్ల రూపాయల వ్యయంతో రహదారుల నిర్మాణం చేపడుతుండగా , వీటిలో ఇప్పటికే 60వేల 799కోట్ల రూపాయల విలువైన పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. మరో 28వేల కోట్ల రూపాయలతో చేపట్టనున్న రోడ్ల పనులు ప్రతిపాదనల దశలో ఉన్నాయన్నారు.

డెస్క్

థాంక్స్

జనగామ జిల్లా అడవి కేశవాపూర్ గ్రామానికి చెందిన గిరిజన మహిళా రైతు బానోత్ విమలకు బ్యాంక్ ఆఫ్ బరోడా నుండి అగ్రికల్చర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ కు సంబంధించిన పథకంలో భాగంగా 25 లక్షల రుణం మంజూరీ అయ్యింది. ఈ రుణం మంజూరీ అయ్యేందుకు సహకరించిన కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డిని రైతు కుటుంబసభ్యులు వచ్చి కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి రైతులను అభినందిస్తూ, నరేంద్రమోదీ ప్రభుత్వం అణగారిన వర్గాల ప్రజలను ఆదుకుంటూ వారి అభ్యున్నతికి కృషిచేస్తుందనటానికి ఇది ఒక సజీవ తార్కాణమని చెప్పారు. మంజూరీ అయిన రుణాన్ని సద్వినియోగం చేసుకుని, అందరికీ ఆదర్శంగా నిలవాలని సూచించారు.

డెస్క్

న్యాయం

భారత రాజ్యాంగం కల్పిస్తున్న ఉచిత న్యాయసేవలపై ప్రతి ఒక్కరికి అవగహన కలిగించి వాటిని సద్వినియోగపరచుకునేలా చేయడమే న్యాయసేవాధికార సంస్థ ముఖ్య ఉద్దేశ్యమని వనపర్తి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కార్తీక్ రెడ్డి అన్నారు. జాతీయ న్యాయసేవల దినోత్సవం సందర్భంగా ఈరోజు జిల్లాకేంద్రంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వనపర్తి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ...

బైట్ - కార్తీక్

PTC, వనపర్తి

రైలు

శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తుల కోసం చర్లపల్లి నుంచి కొల్లాం మధ్య ప్రత్యేక రైలు సర్వీసు నడిపిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఈనెల 18 నుంచి జనవరి 13వ తేదీ వరకు ప్రతి మంగళవారం ఈ రైలు చర్లపల్లి నుంచి బయలుదేరుతుంది.

పీఎన్

జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నిక ప్రచారం చివరి దశకు చేరుకుంది. ప్రచారానికి మరికొన్ని గంటలు మాత్రమే సమయం ఉండటంతో అధికార కాంగ్రెస్, ప్రతిపక్షాలైన బీఆర్ఎస్ , బీజేపీల నేతలు ప్రచారంలో వేగం పెంచారు. ఇప్పటికే అగ్రనేతలు రంగంలోకి దిగి , ఓటర్లను ఆకట్టుకునేందుకు అభివృద్ధిపై హామీలు ఇస్తూనే , ప్రత్యర్థులపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. గెలుపు లక్ష్యంగా ప్రయత్నాలు చేస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీ తరపున ప్రచారంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సభల్లో ప్రసంగిస్తూ...

(Revanth reddy sound byte)

బీజేపీ తరపున నిత్యం ప్రచారం చేసిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వివిధ సమావేశాల్లో మాట్లాడుతూ...

(Kishan reddy sound byte)

బీఆర్ఎస్ తరపున ప్రచారంలో పాల్గొన్న ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు.. ఎన్నికల సభల్లో ప్రసంగిస్తూ...

(Ktr sound byte)

మొత్తం మీద , జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారం నేతల హామీలు, సవాళ్లు, ఆరోపణలతో కొనసాగింది. ఇక ఈ ఉపఎన్నికలో గెలుపు ఎవరిదో తెలియాలంటే ఎన్నికల ఫలితాలు వచ్చే వరకు వేచి చూడాల్సిందే.

పీటీసీ, హైదరాబాద్

కవిత

తెలంగాణలో ఆత్మగౌరవం కోసం జాగృతి పోరాటం సాగిస్తుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. రెండవ రోజు వరంగల్ జిల్లాలో జరుగుతున్న జనం బాట కార్యక్రమంలో పాదయాత్ర చేస్తున్న కవిత మీడియాతో మాట్లాడుతూ.. మేడారం పనుల టెండర్లలో తీవ్ర అవకతవకలు జరుగుతున్నాయని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు తాను ముఖ్యమంత్రి కూతురుగా ఉన్నప్పటికీ చాలా పనులు కాలేదని పేర్కొన్నారు. వరంగల్ లో కొత్తగా కడుతున్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని హరీష్ రావు బినామీ నిర్మిస్తున్నారని, 1100 కోట్ల నుంచి 1700 కోట్ల రూపాయలకు నిర్మాణ వ్యయం ఎందుకు పెరిగిందో చెప్పాలని కవిత డిమాండ్ చేశారు.

వరంగల్

న్యాయసేవలు

ఈరోజు జాతీయ న్యాయసేవల దినోత్సవం. మన దేశంలో శాసన, కార్యనిర్వాహక వ్యవస్థలతో సమానంగా న్యాయ వ్యవస్థ కూడా రాజ్యాంగబద్ధంగా ఏర్పాటై , స్వతంత్రంగా పనిచేస్తోంది. వెనుకబడిన ప్రజలకు న్యాయాన్ని చేరువ చేసేలా , పేదలకు న్యాయ సహాయం అందించడం సహా వివిధ కార్యక్రమాలను ఇది చేపట్టింది. ఈ క్రమంలోనే

లీగల్ సర్వీసెస్ అథారిటీ చట్టం , 1987ను తీసుకొచ్చింది. దీన్ని ప్రారంభాన్ని గుర్తుచేసుకునేందుకు ప్రతి ఏటా నవంబరు 9న 'జాతీయ న్యాయ సేవల దినోత్సవం'గా నిర్వహిస్తారు. ఉచిత న్యాయ సేవల లభ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు పౌరులందరికీ సహేతుకమైన పద్ధతిలో న్యాయం అందేలా చూడటం ఈ రోజు ముఖ్య ఉద్దేశం.

డెస్క్

వాతావరణం

గడిచిన 24 గంటల్లో రాష్ట్రంలో వాతావరణం పొడిగా ఉందని , కనిష్ట ఉష్ణోగ్రతలు తగ్గాయని ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలియజేసింది. ఈరోజు, రేపు, ఎల్లుండి కూడా ఇదే పరిస్థితి ఉంటుందని , చలి మరింత పెరగవచ్చని పేర్కొంది.

పీఎన్

కుక్కలు

సుప్రీం కోర్టు ఇటీవల ఇచ్చిన ఆదేశాల మేరకు

పాఠశాలలు, ఆసుపత్రులు, క్రీడా సముదాయాలు, రవాణా కేంద్రాలు వంటి

ప్రజా ప్రదేశాల నుంచి వీధి కుక్కలను తొలగించాలన్న సూచనలపై గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక డ్రైవ్ చేపట్టింది. కమిషనర్ ఆదేశాల మేరకు  నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రుల పరిసర ప్రాంతాల్లో వీధి కుక్కల పట్టివేత కార్యక్రమాన్ని జీహెచ్ఎంసీ వెటర్నరీ   విభాగం ప్రారంభించింది.

పీఎన్

చైతన్యం

'చైతన్యం- డ్రగ్స్ పై యుద్ధం  ' కార్యక్రమాలలో భాగంగా నిన్న రాత్రి కొత్తగూడెం త్రీ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ మాట్లాడుతూ.. జిల్లా ప్రజలకు డ్రగ్స్ వినియోగం వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించేందుకే నెల రోజుల పాటు చైతన్యం పేరుతో అవగాహనా కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు.

పీటీసీ కొత్తగూడెం